## క్లుప్తంగా

### సూర్యదేవునికి పంచామృతాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పెదపూడి: జి.మామిడాడలో ఉష, ఛాయ, పద్మ, సౌంజ్ఞ సమేత సూర్యనారాయణమూర్తి ఆలయంలో అర్చకులు ఆదివారం స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

### వైఎస్సార్ సీపీని అధిక మెజారిటీతో గెలిపించాలి



పందలపాకలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హరిప్రసాద్‌రెడ్డి తదితరులు

బిక్కవోలు: వైఎస్సార్ సీపీని అధిక మెజారిటీతో గెలిపించాలని సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని పందలపాకలో ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత జగనన్న పాలనకు ఉన్న తేడా ఏమిటో బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. గత ఐదేళ్లుగా సంక్షేమ పథకాల వల్ల కలుగుతున్న లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. పార్టీ జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, పంచాయతీ వార్డు సభ్యులు పడాల దుర్గారెడ్డి, గండి రామతులసి, పడాల కృష్ణారెడ్డి, యాసలపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీకి రూ.10.91 లక్షల శివరాత్రి ఆదాయం

రాజమహేంద్రవరం సిటీ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నాలుగు ఆర్టీసీ డిపోల నుంచి నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా రూ.10,91,730 ఆదాయం లభించిందని జిల్లా ప్రజారవాణా అధికారి షర్మిల అశోక తెలిపారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, గోకవరం డిపోల నుంచి 59 బస్సులు నడపడం ద్వారా 29,400 మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చామని వివరించారు.

### 'ప్రైవేటు' ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్ల ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకూ 800 దరఖాస్తులు వచ్చాయని, ఆసక్తిగల అభ్యర్థులు సీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 25 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# ఇంటింటికీ సురక్షిత తాగునీరే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రూ.8.60 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం



నల్లమిల్లిలో రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



రామేశ్వరంలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: ఇంటింటికీ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలో జి.మామిడాడ, పెద్దాడ, శహపురం, గుబ్బలవారిపాలెం, చింతపల్లి, గండ్రేడు, రాజుపాలెం, రామేశ్వరం, పైన గ్రామాల్లో రూ.8.16 కోట్ల ఖర్చుతో నిర్మించిన తాగునీటి పథకాలను ఆయన ప్రారంభించారు. రామేశ్వరంలో రూ.44 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పేదరికమే ప్రామాణికంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వలంటీర్ వ్యవస్థతో ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలని కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. జగన్ మోహన్‌రెడ్డికి రోజురోజుకూ ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ముఖ్యమంత్రిగా పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంతో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సర్పంచులు లంక మున్ని, డోకుబుర్ర మీనాక్షి, కొటికలపూడి చినబాబు, కేవీవీ సత్యనారాయణ, కొల్లు లోవకుమారి, కుడిపూడి మాధవీలత, సుందరపల్లి ప్రమీల, గుత్తుల పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

**సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం**

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని నల్లమిల్లిలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ భవనాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఆర్‌బీకేలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశారన్నారు. రైతులకు అధునాతన పద్ధతిలో వ్యవసాయ మెళకువలు నేర్పించేందుకు ఏర్పాటు చేసిన ఆర్‌బీకేల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయం, ఉద్యానవన, మార్కెటింగ్, మత్స్య, పశుసంవర్ధక తదితర శాఖల సేవలన్నీ ఆర్‌బీకేల ద్వారా రైతులకు అందిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, సర్పంచ్ నల్లా పద్మ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు లంక చందన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, అనపర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, రాష్ట్ర రైతు, చేనేత విభాగాల కార్యదర్శులు రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పాలాటి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మట్టా శ్రీను, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు, పంచాయితీరాజ్ ఏఈ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### జగన్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష



నల్లమిల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి, వైఎస్సార్ సీపీ నాయకురాలు సత్తి ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని నల్లమిల్లి గ్రామం నుంచి ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తొలుత గ్రామ సర్పంచ్ నల్లా పద్మా, దుర్గాప్రసాద్ దంపతులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లుగా ప్రజలు అన్ని విధాలా సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో పాటు మహిళలకు అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, రైతు భరోసా కేంద్రాలు, విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు అందించారని చెప్పారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ప్రజలంతా జరిగిన మంచిని చూసి మళ్లీ వైఎస్సార్ సీపీకి ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, డాక్టర్ సూర్యనారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం పట్టివేత

సీతానగరం: రాపాకలో 216 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని డిప్యూటీ తహసీల్దార్ పీఎస్ఎన్ మూర్తి ఆదివారం తెలిపారు. తమకు అందిన సమాచారంతో రాపాకలో శనివారం రాత్రి ఓ ఇంటి ఆరుగుపై ఐదు రేషన్ బియ్యం బస్తాలను గుర్తించామన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని 37వ నంబరు షాపునకు తరలించామని చెప్పారు. ఎంఎస్ఓ విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యుత్ సంస్కరణలతో ప్రగతి

- లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి సబ్ స్టేషన్ల ఏర్పాటు
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వెల్లడి
- కాటవరం, చినకొండేపూడిల్లో రూ 5.04 కోట్లతో నెలకొల్పిన సబ్ స్టేషన్లు ప్రారంభం



చినకొండేపూడి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: వ్యవసాయం, పరిశ్రమలు, గృహావసరాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. ఆదివారం కాటవరంలో రూ.2.78 కోట్లు, చినకొండేపూడిలో రూ.2.26 కోట్ల నిధులతో నిర్మించిన రెండు విద్యుత్ ఉప కేంద్రాలను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ 2009 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టీడీపీ.. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఒక్క సబ్ స్టేషన్ నిర్మించిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అన్ని శాఖల ద్వారా నిధులు మంజూరు చేసుకుని, పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాజానగరం మండలంలో పేపకాల దిబ్బలో రూ.40.5 కోట్లతో నిర్మించనున్న 220/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా వర్చువల్‌లో శంకుస్థాపన చేశారని, ఈ పనులు త్వరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సబ్ స్టేషన్ పూర్తయితే రాజానగరం, కోరుకొండ మండలాల్లో లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, నాలుగు లక్షల మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రాజానగరం, కోరుకొండ మండలాల్లోని రాధేయపాలెం, వెలుగుబంద, నరసాపురాల్లో ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 33/11 కేవీ విద్యుత్ కేంద్రాలను నూతనంగా నిర్మించుకుని ప్రారంభించామన్నారు. సీతానగరం మండలంలో చినకొండేపూడి, కాటవరాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించామని చెప్పారు. కాటవరం విద్యుత్ ఉప కేంద్రం వల్ల కాటవరంతో పాటు, జాలిమూడి, మునికూడలి, కూనవరం, చినకొండేపూడి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో రఘుదేవపురం, సీతానగరం, చినకొండేపూడి, సింగవరం, చీపురుపల్లి, నాగంపల్లి గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా, రైతుల వ్యవసాయ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాలను పూర్తిగా అభివృద్ధి చేస్తూ, వాటి సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరోవైపు ప్రతి రైతుకూ ఉచితంగా పగటిపూట నాణ్యమైన విద్యుత్‌ను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ధాట్ల శ్రీధర్‌వర్మ, వై డేవిడ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు డి.చిట్టిరాజు, బీవీఎస్ఎన్ రామకృష్ణ, ఏఈ డి.ఆనందప్రసాద్, ఇన్‌చార్జి ఇంజినీర్ కె.శ్యామ్‌కుమార్, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వైస్ ఎంపీపీ–1 ముదునూరి సురేష్‌రాజు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో–కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, ఆర్బీకే మండల చైర్మన్ వలవల వెంకట్రాజు, ఎంపీటీసీ తాడేపల్లి వెంకట్రావు, సర్పంచ్‌లు కోండ్రపు ముత్యాలు, చెరుకూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు కోన రామకృష్ణ, సత్తి పండురాజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పోలినాటి రామచంద్రరావు, చల్లమళ్ల సుజీరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్ కొంటే.. గుండె 'చెరువే..'

- ముంపు నీటి ప్రాంతంలో లేఅవుట్
- ఆక్రమణలకు గురైన చెరువులు
- కొనుగోలుదారులను బురిడీ కొట్టించే ఎత్తులు



ముంపు నీరు చేరే ప్రాంతంలో వేసిన లేఅవుట్. పక్కనే ఆక్రమణకు గురవుతున్న చెరువు

రాజానగరం: పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 31 లక్షలకు పైబడి నివాస స్థలాలు పంపిణీ చేయడం, జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగం కాస్త మందగించింది. అయితే కొందరు రియల్టర్లు ప్రధాన రోడ్లను ఆనుకుని ఉన్న స్థలాల్లో లేఅవుట్లు వేసి, సొమ్ము చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజానగరంలోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. విశాలమైన రోడ్లు, కాంతులు చిందే విద్యుద్దీపాలు, ఆకట్టుకునే రీతిలో గ్రీనరీని సృష్టించి కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు. ఈ కోవలోనే రాజానగరం–సూర్యారావుపేట పాత హైవేను చేర్చి వేసిన ఓ వెంచర్ కనిపిస్తోంది. ఆన్‌లైన్‌లో చూస్తే దీనికి అత్యంత చేరువలోనే ఎయిర్‌పోర్టు, యూనివర్సిటీ, ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు ఉన్నట్టుగా చూపించారు. ఇవన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సర్వసాధరణమని భావించినా, ఆ లేఅవుట్ మొత్తం ముంపు ప్రాంతంలోనే ఉంది. దానిని ఏమాత్రం ఎత్తు చేయకుండా, ప్లాట్లు వేసి, విక్రయాలు చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉన్న రెండు చెరువులనూ ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టుగా వినికిడి. ఫరిజల్లిపేట, కానవరం, చక్రద్వారబంధం, శ్రీకృష్ణపట్నం తదితర ప్రాంతాల నుంచి ముంపు నీరు దిగువనున్న ఈ చెరువులకు చేరుతుంది. కొద్దిపాటి వర్షం కురిసినా ఈ ప్రాంతం జలమయం అవుతోంది. అటువంటి ప్రాంతంలో లేఅవుట్ వేయడమే కాకుండా, పల్లపు ప్రాంతాన్ని మెరక చేయకుండా కొనుగోలుదారులకు అంటగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఎక్కడ వెంచర్ వేసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ ప్రాంతంలో పంచాయతీకి ఇచ్చే కామన్ సైట్‌ని అందమైన పార్కుగా అభివృద్ధి చేసి, కొనుగోలుదారులను ఆకర్షించేందుకు యత్నిస్తుంటారు. ఈ లేఅవుట్‌లో మాత్రం అందుకు భిన్నంగా పక్కనున్న శ్మశాన వాటికను లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారు. ఎందుకంటే.. ఆ శ్మశానాన్ని చేర్చి ఉన్న పుంతదారిని వెంచర్‌లో ప్రధాన రోడ్డుగా చూపించి, శ్మశానం ఆనవాళ్లు కానరాకుండా చుట్టూ ఎతైన గోడను నిర్మించి, గేట్లు పెట్టారు. ఈ విషయమై రాజానగరం పంచాయతీ కార్యదర్శి ఎం.ప్రసాద్‌ను వివరణ కోరగా, చెరువుల ఆక్రమణలకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఇక ఎత్తుపల్లాల విషయాన్ని రుడా అధికారులు చూసుకుంటారన్నారు.

# విద్యుత్ సమస్యలకు చెక్

- వేసవిలో లోఓల్టేజ్ తలెత్తకుండా చర్యలు
- నాలుగేళ్లలో రూ.75.06 లక్షల వ్యయంతో పనులు



రంగంపేటలో లోఓల్టేజ్ సమస్య పరిష్కారానికి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

రంగంపేట: వేసవి సమీపిస్తున్న తరుణంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్తు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా మండలంలోని రంగంపేట, వడిశలేరు, ఎస్టీరాజాపురం, ఈలకొలను, దొంతమూరు, ముకుందవరం, వీరంపాలెం, నల్లమిల్లి, సింగంపల్లి, వెంకటాపురం, చండ్రేడు, పెదరాయవరం తదితర గ్రామాల్లో అవసరమైన ప్రదేశాల్లో, లోడ్ అధికంగా వచ్చే ప్రాంతాలను గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ బ్యాంకులు, పోల్స్, కేబుల్స్, ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశారు. గత నాలుగేళ్లలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.75.06 లక్షల వ్యయంతో పనులు చేపట్టారు. దీంతో మండలంలోని ఐదు విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్తు సమస్యలకు చెక్ పెట్టినట్టింది. అత్యవసర సమయాల్లో వినియోగించడానికి మరో నాలుగు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరుకు అధికారులకు నివేదికలు పంపించారు.

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు**



విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాం. మండలానికి నాలుగు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధం చేస్తున్నాం. వేసవిలో విద్యుత్ అంతరాయాలు, లోఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాం. కోటపాడు, నల్లమిల్లి, వెంకటాపురం, వీరంపాలెం తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలపడంతో వాటిని పరిష్కరించాం.

– సీహెచ్ నాగేశ్వరరావు, ఏఈ, రంగంపేట మండలం



పశ్చిమ గానుగూడెంలో వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి

# సంక్షేమ పాలనకు మద్దతివ్వాలి

- వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి
- టీడీపీ, జనసేన నుంచి 150 మంది పార్టీలో చేరిక

మధురపూడి: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతు పెరుగుతోందని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం రాత్రి కోరుకొండ మండలం పశ్చిమగానుగూడెం గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 150 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయా పార్టీలకు చెందిన పత్తి కృష్ణ, యడ్ల బాలు, కోమలి కృష్ణ, పులగం రాజీవ్‌గాంధీ ఆధ్వర్యంలో చేరిన వారికి విజయలక్ష్మి కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల మద్దతు, భగవంతుడి ఆశీస్సులతో పాలన సాగిస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిసిగ్గుగా నిందారోపణలు చేస్తున్నాయన్నారు. ఒక్కడిని ఎదుర్కొనే సత్తా టీడీపీకి లేక, జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుందన్నారు. చంద్రబాబు పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. తన కుమారుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పశ్చిమ గానుగూడెం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, సంక్షేమాభివృద్ధి పాలనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా కొందరు పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, పార్టీ నాయకులు అడపా కనకరాజు, గణేశుల పోసయ్య, ఉల్లి గణ, గట్టి ప్రసాద్, బత్తిన వెంకట్రావు, మేడిశెట్టి రాంబాబు, తూలూరి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పెద్ద పీట

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- రఘుదేవపురంలో వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల లబ్ధి పంపిణీ





రఘుదేవపురం సభకు హాజరైన మహిళలు. నమూనా చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి

సీతానగరం: రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని, మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఆదివారం రఘుదేవపురంలో మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా, చేయూత మహిళా లబ్ధిదారుల సమావేశం జరిగింది. వైఎస్సార్ ఆసరాలో 1,632 సంఘాలకు రూ.13.71 కోట్లు, వైఎస్సార్ చేయూత పథకంలో 3,429 మంది లబ్ధిదారులకు రూ 6.43 కోట్లు నాలుగో విడత నమూనా చెక్కును ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మహిళలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారితే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు మహిళల రుణాలు మాఫీ చేస్తానని, నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తానని 650 మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులమతాలకు, పార్టీలకతీతంగా నవరత్నాల పథకాలను అందించారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్న వ్యత్యాసాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 20,178 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందించినట్టు తెలిపారు. మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. మహిళలకు రక్షణగా దిశా చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఇదే మండలంలో పుట్టి పెరిగిన టీడీపీ నాయకుడు ఎమ్మెల్యేగా పనిచేశారని, అతని హయాంలో జరిగిన అభివృద్ధి సున్నా అని విమర్శించారు. నేడు వైఎస్సార్ సీపీ చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. రూ.104 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు త్వరలో పూర్తవుతుందన్నారు. రూ.217 కోట్లతో గోదావరి నీటిని ప్రతి ఇంటికీ తాగునీటిగా అందిస్తున్నామన్నారు. రఘుదేవపురంలో పీహెచ్‌సీని 36 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి, రూ.8 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. సీతానగరంలో క్రీడా వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాజానగరం నియోజకవర్గంలో రూ.1,158 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.1,142 కోట్లతో వివిధ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించామన్నారు. వ్యవసాయానికి రెండు పంటలకూ సాగునీటిని అందిస్తున్నామన్నారు. మండలంలో వైఎస్సార్ చేయూత పథకంలో నియోజకవర్గంలో 12,310 మంది లబ్ధిదారులకు రూ.90.78 కోట్లు నాలుగేళ్లలో అందించినట్టు వివరించారు. వైఎస్సార్ ఆసరా పథకంలో నియోజకవర్గంలో నాలుగు విడతల్లో రూ.181.30 కోట్లు ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్వాక్రా మహిళలకు రూ.182 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. తమ కుటుంబం ఎప్పుడు ప్రజలకు సేవలందించాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లో ఉన్నామని, దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్‌రావు ఆశయాల సాధనకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు.

**సమష్టిగా ముందుకు సాగుదాం**

ఎన్నికల సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే రాజా పిలుపునిచ్చారు. ఆదివారం రఘుదేవపురంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ గెలుపులో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పార్టీకి అఖండ మెజార్టీ తీసుకురావాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమం అందించిందన్నారు. జగనన్న పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. కాతేరు–సీతానగరం నాలుగు లైన్ల రోడ్డు, రఘుదేవపురంలో 36 పడకల ఆస్పత్రి, గోదావరిలో ముంపు నీరు ఎత్తిపోసే పథకమే కాకుండా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు. రాబోవు 40 రోజులు పార్టీ శ్రేణులు తీవ్రంగా శ్రమించాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముదునూరి సురేష్‌రాజు, సత్యం మదన్‌బాబు, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో–కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, సర్పంచ్ ఇండుగుమిల్లి చంద్రలీల, ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు,, పార్టీ నాయకులు చల్లమళ్ల సుజీరాజు, గెద్దాడ త్రిమూర్తులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు